

## హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్..

- బీజేపీ రాష్ట్ర నేత తాండ్ర హర్షం

3


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

బుధవారం 09 అక్టోబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# నాణ్యమైన విద్యకు తెలంగాణ రాష్ట్రం మోడల్‌గా నిలవాలి

- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రాన్ని నాణ్యమైన విద్యకు మోడల్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఉపముఖ్యమంత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖలలో అభివృద్ధి పథకాలు, వరద సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ శాఖలచే నిర్వహిస్తున్న హాస్టళ్లు, భవనాలు, కావాల్సిన నిధులు, సమస్యల గురించి సంబంధిత అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, విద్యకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, అంతర్జాతీయ ప్రమాణాలతో పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు విద్య అందించడానికి చర్యలు చేపడుతుందని అన్నారు. జిల్లా అధికారులు ప్రతి 15 రోజులకు ఒకసారి సంక్షేమ వసతి గృహాల్లో రాత్రి



బస చేయాలన్నారు. త్వరలో మేము సైతం సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని, తేడా వస్తే వార్డెన్ ను బాధ్యుడిగా చేయమని, సంబంధిత జిల్లా అధికారి పైనే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రాధాన్యతగా స్కాలర్ షిప్, కాస్మెటిక్ చార్జ్‌లు, డయట్ బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. హాస్టల్ డయట్ బిల్లులు ప్రతినెలా రెగ్యులర్ గా చెల్లిస్తామన్నారు. 2 నెలల క్రితం జరిగిన కలెక్టర్ ల కాన్ఫరెన్స్ లో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి కావాల్సిన భూ సేకరణ చేయాల్సి ఉండగా, 20 పాఠశాలలకు మాత్రమే ప్రతిపాదనలు వచ్చాయని, మిగతా చోట్ల త్వరగా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల భవనాల నిర్మాణాలకు రూ. 5 వేల కోట్ల ఖర్చుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. పాఠశాలల పిల్లలకు ఇచ్చే పుస్తకాలు, యూనిఫామ్, స్కాలర్ షిప్ తదితరాలన్ని క్యాలెండర్ తయారు చేసి టైం బాండ్ గా అందజేస్తామన్నారు. హైవేల నిర్మాణం క్రమంలో స్థానిక రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, రోడ్డు ప్రమాదాల్లో స్థానికులు ప్రాణాలు కోల్పోతున్నారని, హైవే నిర్మాణ సంస్థల నుంచి నిధులు తెప్పించి దెబ్బతిన్న రహదారుల స్థానంలో కొత్తవి నిర్మించాలన్నారు. ఇటీవల వరదల మూలంగా పైప్ లైన్లు దెబ్బ తినడంతో మిగతా 2లో..

## టేబుల్ టెన్నిస్‌లో మెరిసిన మోహిత్ కృష్ణ

3



## ప్రకృతి పండుగే బతుకమ్మ



4

## సమీకృత రెసిడెన్షియల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

2



# నాణ్యమైన విద్యకు తెలంగాణ రాష్ట్రం మోడల్‌గా నిలవాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఎర్రుపాలెం, కూసుమంచి మండలాల్లో పెద్ద ఎత్తున త్రాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయని, అధికారులు వెంటనే విజిట్ చేసి మరమ్మతుకు గురైన పైప్ లైన్లను శరవేగంగా పునరుద్దరించాలన్నారు. వినియోగదారులు ఫోన్ చేసిన వెంటనే విద్యుత్ సిబ్బంది స్పందించాలని, శాఖపరంగా, సిబ్బంది వ్యక్తిగత సమస్యలు ఉంటే వినేందుకు, పరిష్కరించేందుకు కిందిస్థాయి నుంచి నా వరకు వినేందుకు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. నాణ్యమైన, సంపూర్ణ విద్యుత్తును అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, 2029-30 వరకు రాష్ట్రంలో 20,000 మెగావాట్ల హరిత విద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని ఉపముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్ వినియోగం బాగా పెరుగుతున్న నేపథ్యంలో ఆ మేరకు విద్యుత్ సరఫరాకు అవసరమైన ట్రాన్స్ఫార్మర్లు, లైన్లు, పోల్స్ అప్డేట్ చేసుకుంటూ ముందుకు పోవాలి. అందుకు అవసరమైన బడ్జెట్ ఇతర అంశాలను ప్రభుత్వం సిద్ధం చేస్తూ ముందుకు పోతుందని అన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఊహించని భారీ వర్షాలు, వరదల వల్ల జిల్లాకు చాలా నష్టం వాటిల్లిందని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది మెరుగైన సేవలు అందించి, చాలా తక్కువ సమయంలో పునరుద్ధరణ పనులు చేశారని అభినందించారు. సర్వే ప్రక్రియ పూర్తి చేశామని, బాధితులకు ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందించామని అన్నారు. ఈ సమీక్ష లో జెడ్పి సిఇఓ దీక్ష రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత రెసిడెన్షియల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** ఈనెల 11న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాల శంఖుస్థాపన కు యుద్ధప్రాతిపదన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ స్థలాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. అక్కడి పరిసర ప్రాంతంలో కలెక్టర్ తిరిగి, సభా వేదిక, శంకుస్థాపన ప్రదేశం, కావాలసిన వసతులు, రోడ్డు మార్గం, భూమి చదును పనుల ఏర్పాట్లపై అధికారులకు సూచనలతో ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శంకుస్థాపనకు ముందే రెవెన్యూ



అధికారులు భూమి పూర్తి సర్వే చేపట్టి సరిహద్దు చుట్టు కంచె ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో భాధ్యతలు పంచుకోవాలని సూచించారు. ఈ నెల 11న డిప్యూటీ సీఎం చేతుల మీదుగ జరిగే శంఖుస్థాపన కార్యక్రమానికి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి పాఠశాలల విద్యార్థుల సమీకరణ చేయాలని, విద్యార్థులు యూనిఫామ్ లో హాజరయ్యేలా చూడాల ని అన్నారు. చుట్టుప్రక్కల గ్రామాల్లో పాఠశాలకు సంబంధించి వివరాలతో చక్కటి ఫ్లెక్సీ తయారుచేసి ప్రదర్శించాలన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలకు సంబంధించి సదుపాయాలు, ఉపాధ్యాయులు, మెరుగైన విద్య, సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, బోనకల్ మండల తహసీల్దార్ పూర్ణచందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టేబుల్ టెన్నిస్‌లో మెరిసిన మోహిత్ కృష్ణ



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి :** ఖమ్మం పట్టణానికి చెందిన మోహిత్ కృష్ణ టేబుల్ టెన్నిస్ క్రీడ యందు అంచల అంచెలుగా ఎదుగుతూ జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు పాల్గొని ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ ఖ్యాతిని ఇనుమడింప చేశారు ఇటువల హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి 19 సంవత్సరాల బాలుర టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ నందు ఖమ్మం జిల్లా నుంచి పాల్గొని రాష్ట్రస్థాయి యందు జరిగిన ఛాంపియన్షిప్ నందు వెండి పతకరాన్ని గ్రహించి అదేవిధంగా రాష్ట్ర జట్టులో స్థానం పొందిన మోహిత్ లధక్ నందు జరిగే జాతీయస్థాయిలో కూడా అత్యున్నత ప్రతిభని కనబరిచావాడు పిట్టల మోహిత్, ఖమ్మం గోర్కీ పబ్లిక్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థి తల్లి కామేశ్వరి అండదండలతో ఆమె ప్రోత్సాహంతో ఈ క్రీడను ఎంచుకొని గత మూడు సంవత్సరాలుగా స్టేడియం నందు కోచ్ మూర్తి సహకారంతో ఇప్పటివరకు మూడు జాతీయస్థాయి పోటీలు అనేక రాష్ట్ర పోటీలలో లో పతకాలు సాధిస్తూ ఖమ్మం టేబుల్ టెన్నిస్ యొక్క వర్ధమాన క్రీడాకారుడుగా అభివృద్ధి చెందుతున్నాడు మోహిత్ యొక్క ప్రతిభను గుర్తించి ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ తనకు అన్ని విధాలుగా సహాయాన్ని అందిస్తామని భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని కోరారు. జాతీయ స్థాయిలో రాణిస్తున్న పిట్టల మోహిత్ కృష్ణను జిల్లా క్రీడా అధికారి సునీల్ రెడ్డి అభినందిస్తూ గత సంవత్సరంగా ఖమ్మం టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సాధిస్తున్న విజయాలను గమనిస్తూ ఉన్నామని భవిష్యత్తులో చక్కటి క్రీడా వాతావరణం కల్పించడానికి ప్రయత్నాలు సాగుతున్నాయని టేబుల్ టెన్నిస్ అభివృద్ధికి సహకరిస్తానని జిల్లా యువజన క్రీడా అధికారి సునీల్ రెడ్డి అన్నారు . రాష్ట్రస్థాయి మరియు జాతీయస్థాయిలో రాణిస్తున్న మోహిత్‌ను జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి సాంబమూర్తి అభినందించారు. గోర్కీ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ సెక్రెటరీ డాక్టర్ గోర్కీ గారు ప్రిన్సిపల్ గోర్కీ పబ్లిక్ స్కూల్ అధ్యాపక బృందం ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ , కొండా శ్రీధర్ డాక్టర్ ప్రవీణ్ డాక్టర్ సుమంత్ జిల్లా టేబుల్ టెన్నిస్ ఉపాధ్యక్షులు సంపేట ఉపేందర్, రామచందర్ , చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్.జంగాల సునీల్ కుమార్ జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కోశాధికారి పరిటాల చలపతిరావు ఉపాధ్యక్షులు అనుమోలు శ్రుతి కార్యవర్గ సభ్యులు రామారావు, షేక్ మజార్, అనేం రాజేష్ ,రెడ్డి సాయి శివ, గౌరిశెట్టి భవ్యచంద్ క్రీడాకారులు మోహిత్ యొక్క ప్రతిభను క్రీడా ప్రతిభని అభినందించారు.

## టీఎన్జీఓస్ మధిర, నేలకొండపల్లి యూనిట్లు ఏకగ్రీవం





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి :** టీఎన్జీఓస్ యూనియన్ మధిర మరియు నేలకొండపల్లి తాలూకా యూనిట్ల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. మధిర అధ్యక్ష కార్యదర్శులుగా గుర్రం శ్రీనివాసరావు మరియు జి. రజనీకాంత్ నేలకొండపల్లి యూనిట్ అధ్యక్ష కార్యదర్శులుగా బూసా అవినాష్ మరియు అల్లం రవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసర్లు ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన తాలూకా యూనిట్ల నూతన కార్యవర్గాన్ని జిల్లా కో కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్ అభినందిస్తూ కమిటీ భాద్యులు ఉద్యోగుల సమస్యల పట్ల అవగాహన కలిగి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమ ంలో టి ఎన్ జి ఓస్ జిల్లా నాయకులు జయపాల్, కొమరగిరి దుర్గాప్రసాద్, కె లలితకుమారి, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, యర్రా రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొని కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు.

## అంబ భవాని దేవాలయంలో వడ్డేబోయిన దంపతుల పూజలు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మం నగరం 25వ డివిజన్లోని రిక్కా బజార్లో వేంచేసి ఉన్న మాతా శ్రీ అంబ భవాని మరియు ఖమ్మం నగర బావసార్ క్షత్రియ మండలి మందిర కమిటీ పూర్ణకుంభంతో రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ వడ్డేబోయిన ఇందిర నరసింహారావు దంపతులకు ఘన స్వాగతం పలికి మందిరంలోనికి ఆహ్వానించినారు. అనంతరం పూజ కార్యక్రమాలు నిర్వహించి వడ్డేబోయిన దంపతులు ఇద్దరినీ శాలువాతో ఘనంగా సత్కరించినారు. ఈ సందర్భంగా వడ్డేబోయిన మాట్లాడుతూ మన మందిర కమిటీ బావసార్ క్షత్రియ మండలి సభ్యులలో మేము కూడా ఒక సభ్యుల్లాగా కలిసిమెలిసి ఉంటూ మీరు ఎప్పుడు ఏక్షణమున పిలిచినా ,కూడా మీతో పాటు ఇక్కడ పుట్టి పెరిగినందుకు మేము కూడా ఈ యొక్క కార్యక్రమాలలో కష్టసుఖాలలో పాలుపరచుకుంటామని అన్నారు. అదేవిధంగా తర్వాత జగజ్జీయే సరస్వతి మరియు కుంకుమ పూజ కార్యక్రమాలలో భవానీలు, స్వాములు, మహిళలు పాల్గొని శు క్రవారం జరిగే రథయాత్రలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగిశెట్టి రాధాకృష్ణ, మైనార్టీ నాయకులు ఎస్కే ఖాజా, కందికొండ శ్రీను, క్షత్రియ మండలి చైర్మన్ గోజే శ్రీనివాసరావు, మందిర కమిటీ చైర్మన్ గుజ్జురు శ్రీనివాసరావు, మందిర కమిటీ వైస్ చైర్మన్ రవికుమార్, మరియు భవానీలు, స్వాములు గోజే రాము, మణిదీప్, మహిళా మందిర కమిటీ సభ్యులు గోజే లక్ష్మీ పార్వతి, గోజే మాధవి, గోజే శంకరి భాయ్, అలనే వీరాబాయ్, ముదులాకర్ రాధా బాయ్, గుజ్జురు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్..

- బీజేపీ రాష్ట్ర నేత తాండ్ర హర్షం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** మంగళవారం వచ్చిన రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో బిజెపి హర్యానాలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం చాలా చరిత్రాత్మకమని ఈ హ్యాట్రిక్ విజయంతో బిజెపి చరిత్ర సృష్టించందని, మునుపెన్నడూ లేనివిధంగా హర్యానా ప్రజలు బిజెపికి మద్దతు తెలపడం దేశవ్యాప్తంగా బిజెపి కార్యకర్తల్లో నూతన ఉత్తేజ నింపిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. హర్యానా ప్రజలు చాలా తెలివిగా తీర్పు ఇచ్చారని కాంగ్రెస్ ఊహలకు గండి కొట్టారని హర్యానా తీర్పును చూసి దేశవ్యాప్తంగా ప్రజలను మోసం చేయాలనసే కోరికను హర్యానా ప్రజలు తిప్పి కొట్టారు. మోడీ గారి పరిపాలనకు ఓటు హక్కుతో తమ మద్దతు తెలిపారని, రాబోయే ఎన్నికల్లో కూడా బిజెపి మోడీ, అమిత్ షా, నడ్డా, ఆధ్వర్యంలో ఇంకా ముందుకు దూసుకెళుతుందని, దేశవ్యాప్తంగా ప్రజలు బిజెపి పాలను కోరుకుంటున్నారని దానికి ఈరోజు వచ్చిన హర్యానా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికల రిజల్ట్స్ ను చూస్తే అర్థమవుతుందని ఈ సందర్భంగా గుర్తు



చేశారు. గత చరిత్ర చూసుకున్నట్లయితే హర్యానాలో ఇప్పటివరకు ఏ పార్టీ కూడా మూడోసారి అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవని, రైతుల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు హర్యానాలో బిజెపికి వ్యతిరేకంగా మారుతాయి అన్న బూచిని చూపి కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చూసిందని, ప్రజలు తెలివిగా నిర్ణయం తీసుకొని ఓటుతో కాంగ్రెస్కు బుద్ధి చెప్పారని అన్నారు. అలాగే జమ్మూలో కూడా తనదైన ముద్ర వేయడం చాలా హర్షించదగిన విషయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హర్యానా రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి రావడం అనే విషయం సాధారణం కాదని ఎందుకంటే గత కొంతకాలంగా హర్యానా రాష్ట్రంలో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ అనేక కార్యక్రమాలు చేపట్టింది, రాష్ట్రంలో అశాంతి సృష్టించింది, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నం చేసినప్పటికీ ప్రజలు బిజెపికి పట్టం కట్టారు. మోడీ పరిపాలనకు పట్టం కట్టారు. ఈ యొక్క విజయం దేశవ్యాప్తంగా ప్రభావం చూపుతుందనీ అన్నారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణలో కూడా అధికారం చేపడతామని ఆశాభావం వ్యక్తం చేశారు. హర్యానాలో మూడోసారి అధికారం ఇచ్చిన ప్రజలకు బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు ధన్యవాదాలు తెలియజేశారు.

## అర్హులందరికీ పారదర్శకంగా లబ్ది చేకూరుస్తున్నాం : రాష్ట్ర మంత్రి పొంగులేటి



**కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి:** ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ పారదర్శకంగా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి/షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలను ఇందిరమ్మ రాజ్యంలో మరింత మెరుగ్గా అమలు చేస్తున్నామని అన్నారు. కూసుమంచి మండలంలో 40 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకం క్రింద ఒక్కో జంటకు లక్షా 116 రూపాయల చొప్పున మొత్తం 40 లక్షల 4 వేల 640 రూపాయలను పారదర్శకంగా అందజేశామని మంత్రి తెలిపారు. అదే విధంగా ఆపదలో ఉన్న 84 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మొత్తం 26 లక్షల 58 వేల 500 రూపాయల చెక్కులను పంపిణీ చేశామని, అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ జి. గణేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ ఎన్నిక

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఖమ్మం జిల్లా 12వ మహాసభ హవేలీలోని నాగార్జున ఫంక్షన్ హాల్ లో జరిగింది .ఈ మహాసభలో సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు,గా మెరుగు రమణ, బండి పద్మ, ఎన్నికయ్యారు .వీరితో పాటు ఉపాధ్యక్షులుగా మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, షేక్ మెహరున్నీసా బేగం, సహాయ కార్యదర్శులుగా పయ్యావుల ప్రభావతి పి.నాగసులోచన గార్లు ఆఫీస్ బేరర్స్ గా శీలం కరుణ, జొన్నలగడ్డ సునీత, పెండ్యాల సుమతి, బెల్లం లక్ష్మి, గుడిమెట్ల రజిత, కత్తుల అమరావతి, ఎన్నికైనారు ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి హాజరై కమిటీ ఎన్నిక చేశారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన మెరుగు రమణ,బండి పద్మ గార్లు ఈరోజు ఖమ్మం సుందరయ్య భవన్లో కమిటీ సభ్యులతో పాటు ఈ క్రింది తీర్మానాలను విడుదల చేశారు. మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు, హింస, అరికట్టాలి. పసివయసు నుంచి పండు ముసలి వరకు మహిళల మీద ప్రతిరోజు అత్యాచారాలు జరుగుతున్నాయని వీటికి మూలం మద్యం, డ్రగ్స్ , సెక్స్ సాహిత్యం, సినిమాలు, పబ్బులు వీటిని ప్రభుత్వం



నిషేధించాలని మహిళలకు రక్షణ కల్పించాలని హింసకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి .దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన నేటికీ చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించలేదని మోడీ ప్రభుత్వం చట్టం చేశామని చెబుతున్న అమలుకు నోచుకోవడం లేదని వెంటనే మహిళా సాధికారతకు పార్లమెంటులో 33% రిజర్వేషన్ బిల్లును ఆమోదించింది అమలు చేయాలని 12వ మహాసభ డిమాండ్ చేసింది. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలి. బిజెపి అధికారంలోకి వచ్చాక డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సాధారణ ప్రజల మీద నిత్యవసర వస్తువుల రేట్లు అన్ని పెంచి భారం మోపిందని అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు 130 డాలర్ల నుండి 70 డాలర్లకు తగ్గినా,డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించడం లేదని వీటి ధరల పెరుగుదల వల్ల సాధారణ ప్రజలు నిత్యవసర వస్తువులను కొని తినలేక అనేక కుటుంబాలు అర్ధాకలితో ,మహిళలు రక్తహీనత తోటి బాధపడుతున్నారని పెరుగుతున్న ధరలను నియంత్రించాలని 12వ మహాసభ తీర్మానం ఆమోదించింది. ఎన్నికలకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మహాసభ మరో తీర్మానంలో పేర్కొన్నది.ఈ మహాసభలు అత్యంత ఉత్సాహపూరితంగా 250 మంది ప్రతినిధులతో జరిగింది ప్రారంభానికి ముందు సంఘం సీనియర్ నాయకురాలు ఏలూరు జయమ్మ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంఘంలో పనిచేసి అమరులైన వారికి పూలమాలలు వేసి నివాళులర్పించి మహాసభను ప్రారంభించి కమిటీ ఎన్నిక వరకు దిగ్విజయంగా మహాసభను నిర్వహించారు.

## మార్క్ ఫెడ్ పాలకవర్గం సమావేశంలో పాల్గొన్న కొత్వాల



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణా రాష్ట్ర మార్క్ ఫెడ్ 30వ పాలకవర్గం సమావేశం హైదరాబాద్ లో నిర్వహించారు. మంగళవారం హైదరాబాద్ లోని మహాత్మా గాంధీ మార్క్ ఫెడ్ భవనంలో జరిగిన పాలకవర్గం సమావేశంలో డైరెక్టర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు ఇతర పాలకవర్గం సభ్యులు పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. నూతన ఎండీ, చైర్మన్ లను సన్మానించిన కొత్వాల ఈ సందర్భంగా కొత్వాల నూతనంగా మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వి. శ్రీనివాసరెడ్డి ని, చైర్మన్ మార గంగారెడ్డి, వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ ను సన్మానించారు. ఈ సమావేశంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా ఉండేది సిపిఐ (ఎం)

యర్రా శ్రీకాంత్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** పేద ప్రజలకు అండగా ఉండేది సిపిఐ (ఎం) పార్టీ మాత్రమేనని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అన్నారు. మంగళవారం జిల్లా సెంటర్ ఆఫీసు శాఖ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం వర్కర్స్ శాఖ మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా శాఖా మహాసభలకు హాజరైన యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ దేశంలో ఆకలి, దుర్భర దారిద్ర్యం, పేదరికం ఒక పక్క పెరుగుతుంటే అంబానీ, అదానీలకు కోట్ల రూపాయల ఆర్థిక సహాయం ప్రభుత్వం చేస్తుందని, పేదలను పట్టించుకోకుండా ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం జరుగు తుందని, దీని వలన దేశం విచ్ఛిన్నం జరిగే అవకాశం ఉందన్నారు. సిపిఎం పార్టీ నిరంతరం




ఉద్యమిస్తూ, ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తూ, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. పార్టీ జిల్లా సెంటర్ శాఖలు జిల్లాలో వున్న పార్టీ శాఖలకు ఆదర్శంగా ఉండాలనికోరారు. పార్టీ నిర్వహించే ఆందోళనా, పోరాటాలకు జిల్లా కేంద్రంలో వున్న పార్టీ సభ్యులు పాల్గొనాలని కోరారు. నూతన శాఖా కార్యదర్శులుగా రమేష్, రాధాకృష్ణలు ఎన్నికయ్యారు. ఈ మహాసభలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, ఆర్.ప్రకాష్, సభ్యులు కె.వి.నవీన్, నాదెండ్ల శ్రీనివాస్, పగడాల నాగేశ్వరరావు, తుశాకుల లింగయ్య, పి.కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, ఆంజనేయులు, సందీప్, వీరభద్రం, వెంకటమ్మ, కోటేశ్వరి, పద్మ తదతరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పండుగే బతుకమ్మ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** బతుకమ్మ పండుగ అంటే ప్రకృతి పండుగ, ఒక సామాజిక చైతన్య ప్రతీక, ఆడవాళ్ళ అస్తిత్వ రూపం అని మంగళవారం మంచికంటి హాల్ లో జరిగిన బ్రతుకమ్మ ఉత్సవాలలో పలువరు వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం, జన విజ్ఞాన వేదిక, బోడేపూడి విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో బ్రతుకమ్మ పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి బ్రతుకమ్మ ఒక ప్రతీక అని పేర్కొంటూ ప్రకృతి, పర్యావరణం వంటి 12 రకాల కారకాల సమ్మేళనం బ్రతుకమ్మ అని పాల్గొన్న వక్తలు బ్రతుకమ్మ విశిష్టత చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు చుట్టూ మహిళలు బతుకమ్మ పాటలు పాడుకుంటూ కోలాట నృత్యం చేశారు. ఈ సందర్భంగా ఆడపిల్లని పుట్టనిద్దాం, ఆడపిల్లని బ్రతకనిద్దాం , ఆడపిల్లకు చదువు చెబుదాం అనే కాన్సెప్ట్ తో ఒక ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేయటం జరిగింది. ఈ



కార్యక్రమానికి తెలంగాణ సాంస్కృతిక కేంద్రం జిల్లా కన్వీనర్ పారుపల్లి ఝాన్సీ, విప్లవ కుమార్, జన విజ్ఞాన కేంద్రం జిల్లా నాయకులు మోహన్, రామారావు, పురుషోత్తం, సీతారామ రావు, శివన్నారాయణ, వీరణరాయణ, బొడేపూడి విజ్ఞాన కేంద్రం మేనేజర్ వై. శ్రీనివాసరావు, వీరభద్రం, ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ మరియు వసుంధర, స్వరూప, మల్లిక, శ్రీదేవి, సునంద, పిన్నింటి రమ్య, లక్ష్మి, జ్యోతి, వరలక్ష్మి, డాక్టర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## గాజుల రాజన్న మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాజుల గణేష్ గౌడ్ తండ్రి గాజుల రాజన్న గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ఖమ్మంలోనే ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు, గార్ల మండల కేంద్రంలో కీర్తిశేషులు గాజుల రాజన్న గౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఇల్లందు మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంతో ఉండాలని కోరారు వారి వెంట గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బుడిగ మురళి గౌడ్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు తదితరులు ఉన్నారు...

# వైరా రోడ్డులో పగిలిన పైపులైన్

- **రోడ్డు వెంట వృధాగా పోతున్న తాగునీరు**

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** వైరా రోడ్డులోని హీరో షోరూం సమీపంలోని తాగునీటి పైపులైన్ పగిలిపోవడంతో వైయస్సార్ సర్కిల్ వరకు తాగునీరు వృథాగా పోతుంది. రోడ్డు వెంట పైపులైన్ పగిలిపోవడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. పైపు లైన్లు ఏదో ఒక ప్రాంతం లో పగిలిపోతున్నాయని ప్రతిసారి ఇలా రోడ్డుపై వృథాగా మీరుపోతున్నదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మళ్లీ ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా అధికారులు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలనిప్రజలు కోరుతున్నారు.



## మాస్ లీడర్ మొహమ్మద్ సలాంను పరామర్శించిన ఎంపీ రామ సహాయం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** ఇటీవాలే గుండె సమస్యతో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్నా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాస్ లీడర్ మొహమ్మద్ సలాం ను ఖమ్మం పార్లిమెంట్ సభ్యులు ఎంపీ రామ సహాయం రఘురామ రెడ్డి మంగళవారం ఉదయం పరామర్శించారు. రఘురామ రెడ్డి స్వయంగా సలాం ఇంటికి వెళ్లి సలాంను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సలాం ప్రజల కోసం నిజాయితిగా పనిచేసే మంచి ఉద్యమ నాయకుడు అని జనం చెప్తూ ఉంటారు అని అన్నారు. త్వరగా కోలుకొని జనంలోకి రావాలని ఆకాంక్షిస్తూ మనోధైర్యాన్ని కల్పించారు.రఘురామ రెడ్డి వెంట ట్రయిల్కార్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, చంద్రశేఖర్, సిపిఐ 3టౌన్ ఏరియా కార్యదర్శి నూనెశేశిధర్, సాంబశివ రెడ్డి, జ్వల నర్సింహారావు, బోద వీరన్న, చానా, శేఖర్ నాయక్, ఎండీ మజీద్, యాకుబ్ జానీ,ఖాసీం పాషా, ఎండీ రెహమాన్,జహీరుద్దీన్ సాఖిబ్, ముజామ్మిల్ తదితరులు పాల్గున్నారు.

## మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** మధిర పట్టణంలో 18 డివిజన్లో దేవి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీస్సులు పొంది అన్న ప్రసాదా వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనా ధని కుమార్ మునుగోటి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్ రంగా శ్రీనివాసరావు, తన్నీరు రామకృష్ణ, సిద్ధంశెట్టి సందీప్, గుండె మెడ బాలాజీ, బాహటం శ్రీనివాసరాజు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా టి ఎన్ జి ఓస్ మధిర యూనిట్ ఎన్నికలు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** కేంద్రసంఘం ఆదేశానుసరం జిల్లా ఆడహాక్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం టి ఎన్ జి ఓస్ మధిర యూనిట్ ఎన్నికలు జరిగాయి. ప్రతిష్టత్మకమైన టిఎన్జిఓస్ మధిర యూనిట్ ఎన్నికలకు సి చ్ మధు ఎన్నికల అధికారిగా వ్యవహారించారు. ఈ ఎన్నికల్లో సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కార్యవర్గం ఎన్నిక మొత్తం ఏకగ్రీవమైంది. అధ్యక్షునిగా గుర్రం శ్రీనివాస్ రావు, కార్యదర్శిగా గద్దల రజినీకాంత్,కోశాధికారిగా డివి సాయికుమార్ తో పాటు మరో 12 మంది సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కమిటీ పదవీ కాలం మూడు సంవత్సరాలపాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్, టి ఎన్ జి ఓస్ సభ్యులు జడ్ కొమరగిరి దుర్గాప్రసాద్, కె లలితకుమారి, పెద్దినేని రాధాకృష్ణ, టీ ప్రవీణ్,సగ్గుర్తి ప్రకాశరావు, యర్రా రమేష్, బజ్జురి వెంకటేశ్వరరావు, ఆశాజ్యోతి మధిర యూనిట్ నాయకులు పాల్గొన్నారు.

# బతుకునిచ్చిన అమ్మ.. తల్లి బతుకమ్మ

- బతుకు ఒఅమ్మ=బతుకమ్మ
- సత్యం, శివం, సుందరం సమ్మేళనం బతుకమ్మ
- కవి, రచయిత వజ్రం నాగేశ్వరరావు..



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల తెలంగాణ ప్రాంత ఉనికిని తెలియచేస్తూ మాది అని గర్వంగా చెప్పుకునే తెలంగాణ ఆడబిడ్డల పండువ బతుకమ్మ. ఆశ్రయుజ మాసంలో వస్తుంది. ప్రకృతి సత్యం ఆ ప్రకృతిని దైవంగా భావించటం శివం అందంగా అలంకరించటం సుందరం. ఈ మూడింటి సమ్మేళనమే బతుకమ్మ పండుగ. ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత పరమార్ధం ఉన్నాయి. బతుకునిచ్చిన అమ్మ, బతుకు నేర్పిన అమ్మ, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు సాక్షంగా తల్లి బతుకమ్మ పండుగ నిలుస్తుంది, జీవన వైవిధ్యాన్ని కాపాడే ఈ పండుగ తెలంగాణ జీవనశైలిని విశిష్టతను ప్రత్యేకతను ప్రపంచానికి చాటి చెప్పింది.

**బతుకమ్మ అంటే...** బతుకు అమ్మ=బతుకమ్మ బతుకు నిచ్చి, బతికించే అమ్మ అందుకే తల్లి బతుకమ్మ అయింది. పూలతో కూడిన అమరిక అని అర్థం. రకరకాల పూలతో బతుకమ్మను తాంబాలం పై వరుసల్లో పేరుస్తారు. పేర్చిన బతుకమ్మను తీసుకొని దేవాలయాల ముందు చేరి తీసుకొచ్చిన బతుకమ్మలను మధ్య భాగంలో ఉంచి వాటి చుట్టూ తిరుగుతూ అందరూ ఒకే గొంతుతో గీతాలు ఆలపిస్తారు. ప్రపంచంలో పూలతో భగవంతుని కొలిస్తే, తెలంగాణలో పూలనే దేవతగా ఆరాధించటం తెలంగాణ ప్రత్యేకత.

**బతుకమ్మ చరిత్ర ( కథనాలు)..** లక్ష్మీదేవి అనుగ్రహించి సత్యవతికి ధర్మాంగుడు రాజు భార్య) కుమార్తె జన్మనిచ్చింది, దేవతలు మునిపుంగవులు చల్లగా బతకమని



బతుకమ్మను దీవించారు. కరువు కాటకాలతో ప్రజలు చనిపోతుంటే... ప్రజలంతా గ్రామ దేవత గౌరీదేవిని పూజించి జనాలను బతికించుకుంటారు. నిదర్శనంగా గౌరీ దేవిని పూలతో పూజించి ఆడే ఆట బతుకమ్మ, 9 రోజుల పాటు స్మరిస్తూ పండుగ చేసుకోవడం ఆచారంగా మారింది.

**సద్దుల బతుకమ్మ... 9వ రోజు**
చివరి రోజు చేసే బతుకమ్మను సద్దుల బతుకమ్మగా వ్యవహరిస్తారు, సద్దులు అంటే.. పిండి పదార్థాలతో బతుకమ్మకు సమర్పించే నైవేద్య ముద్దలనే సద్దులు అంటారు. ఈ సద్దులను నైవేద్యంగా పెట్టడంతో సద్దుల బతుకమ్మ అని పిలుస్తారు. అలంకరించిన బతుకమ్మలను మేళా తాళాలతో సకల జనులు కలిసి ఊరేగింపుగా నీటి చెంతకు తీసుకెళ్తారు. ఆడి పాడి గంగమ్మ తల్లికి పూజ చేసి, హారతినిచ్చి వీడ్కోలు పలుకుతూ వచ్చే యేడాదికి మళ్ళీ రావమ్మా అని సాగనంపుతారు. సద్దులను ఒకరికి ఒకరు ఇచ్చిపుచ్చుకుంటూ ఇస్తినమ్మ వాయినం.. పుచ్చుకుంటినమ్మ వాయినం" అని చెప్పుకుంటారు

**ముగింపు..** బతుకమ్మను నీటిలో వదిలి పెట్టడంతో పూలు ఆకులలో ఉండే రసాయనాలు ఔషధ గుణాలను కలిగి ఉండి నీటిని శుద్ధి చేయును. పర్యావరణ పరిరక్షణ ప్రకృతి సమతుల్యతను కాపాడుతుంది. తెలంగాణ ఊపిరిగా ప్రజా జీవనములో మమేకమై పుంఖాను పుంఖాలుగా పాటలకు పుట్టినిల్లుగా బతుకమ్మను కీర్తిస్తారు.

**జాతీయ హోదాను కల్పించాలి..**
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనంగా నిలిచిన బతుకమ్మ పండుగను పురుషాధిక్య సమాజంలో స్త్రీలు తమ కంటూ ఒక పండుగను జరుపుకోవడం స్త్రీలకు ఉన్న స్వేచ్ఛ స్వాతంత్రాలకు మచ్చు తునకగా భావించవచ్చు, కేంద్రం బతుకమ్మ పండుగకు జాతీయ హోదా కల్పించి జాతీయ ఉత్సవంగా నిర్వహించాలని మోటివేషనల్ స్పీకర్ కవి, రచయిత వజ్రం నాగేశ్వరరావు కోరారు.

## గాంధీపురం రైల్వే స్టేషన్‌ను తరలించవద్దని స్థానికుల మనవి..




**కెరటం న్యూస్ ప్రతినిధి:** కారేపల్లి మం.. ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారిలో గల గాంధీ పురం రైల్వే స్టేషన్ ను,అక్కడి నుంచి తరలించవద్దని సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి, స్థానికులు, ప్రయాణికులతో మంగళవారం మధ్యాహ్నం ప్రాంతంలో వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గత 30 సంవత్సరాలుగా ప్రధాన రహదారిపై ఎంతో సౌకర్యంగా ఉండే రైల్వే స్టేషన్ ను చర్లపల్లి గ్రామం వద్ద నూతనంగా నిర్మిస్తున్న స్టేషన్ కు మార్చడం వల్ల స్థానికులు, వ్యాపారస్తులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడతారని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ..రైల్వే అధికారులు స్పందించి స్టేషన్ తరలింపు పునః పరిశీలించాలని వారు కోరుతున్నారు..

## నిరుపేద కుటుంబంలో పుట్టి-ప్రభుత్వ ఉద్యోగం సాధించిన మోదుగు జ్యోతి

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** కృషి, పట్టుదల, ఓపిక, సహనం వీటి అన్నిటిని కల పోసి నిరుపేద కుటుంబంలో జన్మించి, చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయి ఎంతో కష్ట పడి చదువుకొని 2024 మెగా డిఎస్సి లో 24వ ర్యాంక్ తో బయాలజికల్ సైన్స్ లో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించిన దెందుకూరు నివాసి ఆదిమూలం ఆంజనేయులు, రాదా దంపతుల కోడలు మోదుగు జ్యోతి. మోదుగు జ్యోతి భర్త ఆది మూలం వెంకటేష్ (వెంకీ) హెయిర్ ఫోర్ట్ బార్బర్ షాప్ నడుపుతూ ఈ ఇద్దరు దంపతులు వెంకీ, జ్యోతి కులాంత్ర



వివాహం చేసుకొని సమాజానికి ఆదర్శంగా నిలిచారు. జ్యోతికీ ఉద్యోగం రావటం పట్ల గ్రామ ప్రజా ప్రతినిధులు పెద్దలు, వెంకీ కష్టమర్లు అభినందనలు తెలిపారు. అదేవిధంగా మోదుగు జ్యోతి తల్లి మోదుగు కమలమ్మ కూలీ నాలి పనులు చేసుకుంటూ జ్యోతిని కష్టపడి చదివించినందుకు గవర్నమెంట్ ఉద్యోగం రావటం ఎంతో ఆనందంగా వుంది అని జ్యోతికి చదువు నేర్పిన గురువులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు జ్యోతి తల్లి కమలమ్మ తెలిపారు.

## సిపిఎం పార్టీ హమాలీ శాఖల కార్యదర్శుల ఏకగ్రీవంగా ఎన్నిక



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** గార్లపట్టణం లోని వివిధ హమాలీ శాఖ ల కార్యదర్శుల ను ఇటీవల జరిగిన శాఖ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.సివిల్ సప్లై హమాలీ శాఖ కార్యదర్శి గా వంగూరి ఇస్తారి, బజార్ ముఠా హమాలీ శాఖ కార్యదర్శి గా దబ్బా ప్రవీణ్,వేణు మిల్లు హమాలీ శాఖ కార్యదర్శి గా సూర్నపాక ప్రసాద్, మహావీర్ మిల్లు హమాలీ శాఖ కార్యదర్శిగా గంట రాజులను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీ కార్మికుల హక్కుల పరిరక్షణ కు సిపిఎం పార్టీ నిర్వహించే అందోళన, పోరాటాలలో భాగస్వాములం అవుతామని చెప్పారు. ఈ ఎన్నికలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య హరి, మండల నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం,అంబటి వీరాస్వామి,నాయకులు అలవాల రామకృష్ణ, గుండేటి వీరభద్రం తదితరులు ఉన్నారు...

## పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికయిన వెంకటేశ్వరరావు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** హైద్రాబాద్‌లో జరిగిన పిఆర్‌టియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో మధిర నుండి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా వెంకటేశ్వర రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మదార్, రాష్ట్ర కార్యదర్శిగా కృష్ణా రెడ్డి ఎన్నిక కావడం పట్ల పి ఆర్ టి యు మధిర మండలశాఖ పక్షాన వారి ముగ్గురికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశిన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు చిలుకూరి సత్యనారాయణ రెడ్డి, పోలె సుధాకర్. రాష్ట్ర కమిటీలో మధిర కు ప్రాధాన్యత దక్కడం సంతోషా దయం అన్నారు. రాష్ట్ర కమిటీకి ఎన్నికయిన వారికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ నాయకులు కొలగాని. ప్రసాదరావు, బుసా.కోటేశ్వరరావు, పురం సంగారావు, పిల్లి.నరసింహారావు, శాంతబాబు, అప్పారావు జమీర్, తెల్లమేకల శ్రీనివాసరావు, మల్లెల శ్రీనివాస్, జ్యోతి, అనసూయ,బాబురాజ,శ్యామలరావు,అజయ్ కుమార్, నాగేశ్వరరావు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.